యువత క్రీడల్లో రాణించాలి

విజేత జట్టుకు బహుమతిని అందజేస్తున్న బీఆర్ఎస్ యువ నేత మురళీకృష్ణయాదవ్

కొందుర్గు, మార్చి 16: పట్టుదల, అంకితభావంతో యువత క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ యువ నేత మురళీకృష్ణయాదవ్ అన్నారు. మండలంలోని ఎంకిర్యాలలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగింపు వేడుకల్లో పాల్గొని విజేత జట్టుకు బహుమతిని అందజేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో అద్భుతమైన ప్రతిభదాగి ఉంటుందని, క్రమశిక్షణతో సాధన చేస్తే విజయం ఖాయమన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో విజేత జట్టుకు రూ.25వేల నగదుతోపాటు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోవిందు, భీమయ్య, నాయకులు లింగంగౌడ్, అబ్దుల్‌కలాం, రవిగౌడ్, గణేశ్, శేఖర్‌గౌడ్, చెన్నయ్య, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ ప్రారంభం

జైభీం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నీని మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్ ప్రారంభించి మాట్లాడారు. జైభీం యూత్ ఆధ్వర్యంలో ఒకటో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ నిర్వహించడం సంతోషకరమని, ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, సురేందర్, దుర్గని శ్రీను, శేఖర్, కరాటే మాస్టర్ రమేశ్, నర్సింహులు, మహమూద్ పటేల్, ప్రవీణ్, చెన్నయ్య, శ్రీను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్నేహపూరిత వాతావరణంలో ఆటలాడాలి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి
- విజేతలకు బహుమతులు అందజేత

విజేత జట్టుకు బహుమతిని అందజేస్తున్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి

కొందుర్గు, మార్చి 16 : ప్రతి ఒక్కరూ స్నేహపూరిత వాతావరణంలో ఆటలాడాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేగడిచిల్కమర్రి గ్రామంలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగింపు వేడుకల్లో పాల్గొని విజేతలకు బహుమతిని అందజేసి మాట్లాడారు. యువతీయువకులు పట్టుదలతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, గెలుపునకు పొంగిపోకుండా ఓటమికి కుంగిపోకుండా ముందుకు సాగాలన్నారు. అనంతరం క్రీడా పోటీల నిర్వాహకులు ఎమ్మెల్సీని సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మహదేవ్‌పూర్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బంధులాల్, బుచ్చయ్య, నర్సింహారెడ్డి, ఖలీల్, ఆంజనేయులు, కుమార్, నర్సింహులు, బుగ్గ రాములు, హరీశ్వర్‌రెడ్డి, రవిగౌడ్, యాదయ్య, శేఖర్, వీరేందర్‌రెడ్డి, వేణు, రాము, శ్రీకాంత్, సందీప్, పి.శేఖర్, సత్యం, రాములు, ప్రవీణ్, ఉమ్మెంతాల కృష్ణ, నర్సింహులు, రాఘవేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, గణేశ్, రవి, రాజు, రాకేశ్, సతీశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేటి నుంచి భగత్‌సింగ్ స్మారకోత్సవాలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు శంకర్, జగన్

ఇబ్రహీంపట్నం, మార్చి 16 : యువకిశోరాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా ఈ నెల 17 నుంచి 23 వరకు జిల్లాలో నిర్వహించే భగత్‌సింగ్ స్మారకోత్సవాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు జగన్, శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు చేశారన్నారు. వారి జ్ఞాపకార్థం ఈ నెల 17 నుంచి 23వరకు రక్తదాన శిబిరాలు, శ్రమదానాలు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు తమ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు జంగయ్య, రాఘవేందర్, శ్రీకాంత్, వేణు, జగదీశ్ తదితరులు ఉన్నారు.

నేటి మహిళలకు గీతావనజాక్షి ఆదర్శం

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గీతావనజాక్షిని సన్మానిస్తున్న యాదవ సంఘం సభ్యులు, ఇతరులు

మొయినాబాద్, మార్చి 16: నేటి మహిళలకు న్యాయవాది గీతావనజాక్షి ఆదర్శం అని ప్రతి మహిళలోనూ పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలదని యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి జవోజి శేఖర్‌యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం మాజీ సర్పంచ్ , న్యాయవాది గీతావనజాక్షికి చేవెళ్లలోని సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన సందర్భంగా ఆదివారం యాదవ సంఘం సభ్యులు ఆమె నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద దళిత కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదవడంతో పాటు న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాద వృత్తిలోకి వచ్చి 20 ఏండ్ల నుంచి ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రతి రంగంలో పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడర్‌గా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు సోమ గోపాల్‌యాదవ్, నోముల శేఖర్‌యాదవ్, చంటి మాదిగ, యాదగిరి జంగం, సందీప్, సత్యంకర్రోళ్ల , తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు గణితంపై అవగాహన

విద్యార్థులకు గణితంలోని మెళకువలపై అవగాహన కల్పిస్తున్న రిటైర్డ్ జీహెచ్ఎం పాండురంగయ్య

షాద్‌నగర్‌టౌన్, మార్చి 16 : పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గణితంపై ఎలాంటి భయం వద్దని రిటైర్డ్ జీహెచ్ఎం పాండురంగయ్య విద్యార్థులకు సూచించారు. తెలంగాణ గణిత ఫోరం షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు ఏ. నర్సింహులు ఆధ్వర్యంలో పట్టణంలోని సమీకృత బాలుర వసతి గృహంలో ఆదివారం నిర్వహించిన గణితంపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గణితంలోని మెళకువలు తెలుసుకుని దాని ప్రకారం పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధించేందుకు వీలువుంటుందన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలన్నారు. పరీక్ష సమయంలో ప్రశ్నలను క్షుణ్ణంగా చదువుకుని ఆందోళన చెందకుండా రాయాలన్నారు. గణితంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తామని డివిజన్ అధ్యక్షుడు నర్సింహులు తెలిపారు. అనంతరం శ్రీసాయి ఒకేషన్ కళాశాల ఆధ్వర్యం లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ఫోరం సభ్యులు బాలప్రసాద్, ప్రకాశ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

భవానీ ప్రసాద్‌కు పురోహిత పురస్కారం

ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న భవానీప్రసాద్

షాద్‌నగర్‌రూరల్, మార్చి 16 : భగవంతుడికి అనునిత్యం వేద మంత్రాలతో సేవ చేసే వారికి ఇచ్చే అరుదైన పురోహిత వైభవ ప్రవీణ సువర్ణ ఘంట కంకణ పురస్కారాన్ని అత్యంత పురాతన ఎలికట్ట అంబభవానీ ఆలయ ప్రధాన పూజారి తనయుడు గుల్లే శివ శంకర్ భవానీప్రసాద్ అందుకున్నాడు. ప్రతి ఏడాది సీవీ రామన్ అకాడమీ సేవా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ పురస్కారం అందజేస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు విజయ్‌కుమార్ తెలిపారు. సికింద్రాబాద్‌లోని హరిహర కళా భవన్‌లో నిర్వహించిన ఉగాది మహోత్సవ సువర్ణ ఘంటా కంకణ, గోల్డ్ మెడల్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఈ అవార్డును పొందినట్లు భవానీప్రసాద్ తెలిపారు. ప్రశంసాపత్రంతో పాటు సువర్ణ కంకణం పొందడం సంతోషంగా ఉందన్నారు. వంశపారపర్యంగా అమ్మవారి సేవకు అంకితమైన తమ కుటుంబ సభ్యుల్లోభవానీ ప్రసాద్‌కు అరుదైన ఈ పురస్కారం రావడం చాలా సంతోషంగా ఉందని భవానీ తండ్రి మల్లేశ్ పూజరి తెలిపారు.

వసతి గృహంలో మౌలిక వసతులు కల్పించాలి

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్‌నాయక్

షాద్‌నగర్‌టౌన్, మార్చి 16: షాద్‌నగర్ పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వసతి గృహంలోని విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక వసతులు కల్పించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శీను, అరుణ్, రాజేశ్, సునీల్ పాల్గొన్నారు.

బాల్యమిత్రుడికి ఆర్థిక సాయం అందజేత

బాల్యమిత్రుడి కుమారుడు శివకు ఆర్థిక సాయం అందజేస్తున్న బాల్యమిత్రులు

ఆమనగల్లు, మార్చి 16: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంతుక ఈదయ్య ఆనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న 1988-89 జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి బాల్యమిత్రులు కలిసి రూ.50 వేలను ఈదయ్య కుమారుడు శివకు అందజేశారు.

పోమాల్‌పల్లి సరే.. మిగతా గ్రామాల్లో ఎప్పుడు ?

కేశంపేట, మార్చి 16: సంక్షేమ పథకాల అమలులో భాగంగా కేశంపేట మండల పరిధిలోని పోమాల్‌పల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ప్రచార ఆర్భాటాన్ని చేస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ మండల పరిధిలోని మిగతా గ్రామాల్లో సంక్షేమ ఫలాలను ఎప్పుడు అందజేస్తారని బీఆర్ఎస్ యువ నాయకుడు సాజిద్ ప్రభుత్వాన్ని ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. జనవరి 26న కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి అట్టహాసంగా ప్రారంభించి ప్రకటించారని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మండలానికి ఒక గ్రామాన్ని మాత్రమే పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి మిగతా గ్రామాలను విస్మరించారన్నారు. పోమాల్‌పల్లి గ్రామంలో 92కొత్త రేషన్‌కార్డులు, 82 ఇందిరమ్మ గృహాలు, 1215మంది రైతులకు రైతు భరోసా, 5గురికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులు ఎంపిక చేశారన్నారు. మండల వ్యాప్తం గా అన్ని గ్రామాల్లో అదేస్థాయిలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారా? లేక గ్రామానికి 10 వరకు ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి చేతులెత్తేస్తారా? అని ప్రశ్నించారు. కేశంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

యువకుడి ఆత్మహత్య

మొయినాబాద్, మార్చి 16 : ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. చిలుకూరుకు చెందిన ముంజగల్ల మహేశ్ (25) కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మహేశ్‌కు నవనీతతో ఏడేండ్ల క్రితం వివాహం జరిగింది. ఈ నెల 15న సాయంత్రం 6 గంటలకు ఇంటి నుంచి బయటకి వెళ్లిన మహేశ్ తిరిగి రాత్రి 8.30 గంటలకు వచ్చారు. భర్త ఇంటికి వచ్చిన తర్వాత నవనీత బయటకి వెళ్లి తిరిగి ఇంటికొచ్చే సరికి ఇంట్లోని గది తలుపులు మూసి ఉన్నాయి. ఆమె తలుపులు తట్టినా మహేశ్ తీయలేదు. తర్వాత చుట్టు పక్కల వారి సహాయంతో తలుపులను పగులగొట్టారు. అప్పటికే మహేశ్ సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య నవనీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం చేవెళ్లలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

కేశంపేట, మార్చి 16: మండల పరిధిలోని కోనాయపల్లి గ్రామంలో సీఆర్ఆర్ నిధులు రూ.2లక్షలతో నిర్మిస్తున్న అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గ్రామస్తులు ఆదివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నర్సింహారెడ్డి, జంగయ్య, సురేశ్, హరీశ్వర్‌రెడ్డి, హకీం, బి.జంగయ్య, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహా, హన్మంత్‌నాయక్, లక్ష్మయ్య, శ్రీనివాస్, మహేందర్, రాములు, సుధాకర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గుంత తవ్వారు.. వదిలేశారు

మాడ్గుల, మార్చి 16 : మండల పరిధిలోని పాతబ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో మిషన్ భగీరథ మంచి నీటి పైపు పగిలి లీకేజీ ఏర్పడింది. సంబంధిత కాంట్రాక్టర్ 15రోజుల క్రితం గుంతను తీసి అక్కడ మరమ్మతులు చేయించారు. గుంతలో నుంచి తీసిన మట్టిని అలాగే రోడ్డుపై వదిలేశారు. దీంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కొందుర్గు, చౌదరిగూడ మండలాలతో పాటు కేశంపేట మండల పరిధిలోని పోమాల్‌పల్లిలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు షాదన్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేశారు. - కేశంపేట/కొందుర్గు, మార్చి 16

మండల పరిధిలోని నర్సప్పగూడలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.21లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. - నందిగామ, మార్చి 16

యువకుడి మృతదేహం లభ్యం

మధు (ఫైల్)

ఇబ్రహీంపట్నం, మార్చి 16 : ఇబ్రహీంపట్నం పెద్దచెరువులో ఓ యువకుడి మృతదేహం లభ్యమైంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు.. ఇబ్రహీంపట్నం పట్టణానికి చెందిన సింగారం మధు (28) స్థానిక మున్సిపాలిటీలో వాటర్‌మన్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం నుంచి కనిపించకపోవడంతో అతడి తల్లిదండ్రులు పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం ఇబ్రహీంపట్నం పెద్దచెరువు తూము వద్ద మధు పర్సు, చెప్పులు, గుర్తించి ఆదివారం ఉదయం డీఆర్ఎఫ్ బృందాలతో సుమారు నాలుగు గంటలపాటు శ్రమించి మృతదేహాన్ని బయటకు తీశారు. యువకుడి మృతికి కారణాలు తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యువకుడి మృతిపై కుటుంబీకులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

చేవెళ్లటౌన్, మార్చి 16: మైనర్లు వాహనాలు పడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని చేవెళ్ల ట్రాఫిక్ ఏఎస్సై కిశన్ నాయక్ తెలిపారు. చేవెళ్లలో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. బైక్ నడిపేటప్పుడు లైసెన్స్‌తో పాటు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రేపు మెగా జాబ్ మేళా

ఇబ్రహీంపట్నం, మార్చి 16 : లీడింగ్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎలిమినేడులో మంగళవారం మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంఖాల శేఖర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలిమినేడు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు 18 నుంచి 33 ఏండ్ల వారు, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్హత సర్టిఫికెట్లతో ఆసక్తి ఉన్న వారు హాజరు కావాలని తెలిపారు.

మాదిగలను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రిలే నిరాహార దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కడ్తాల్, మార్చి 16 : ఎస్సీ వర్గీకరణను చేపట్టకుండా ఉద్యోగాలను భర్తీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను వంచిస్తున్నదని ఎమ్మార్పీఎస్ నాయకులు మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే అన్ని శాఖల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరో రోజుకు చేరుకున్నాయి. ఆదివారం చేపట్టిన దీక్షలో చుక్కాపూర్ గ్రామానికి చెందిన యాదయ్య, మల్లేశ్, రాజశేఖర్, శ్రీను, శివమణి, శ్రీనివాస్, నవీన్, చిన్నా, గణేశ్, మనోహర్, శ్రీకాంత్ కూర్చున్నారు. వారికి తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతయ్య పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందు ఎస్సీ వర్గీకరణ చేపడతామని... సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలోని పెద్దల ఒత్తిడి మేరకు ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. వర్గీకరణ చేపట్టకుండా గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలను భర్తీ చేయడమేంటని ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోని ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యాదయ్య, కృష్ణ, శ్రీకాంత్, మహేశ్, సంజీవ, రాజు, సురేశ్, కుమార్, చంద్రశేఖర్, అజయ్, శశికాంత్, బాలరాజు, శివకుమార్ పాల్గొన్నారు.

వేములనర్వలో కంటి వైద్య శిబిరం

కంటి పరీక్షలు చేస్తున్న ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్యులు

కేశంపేట, మార్చి 16: మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో ఎల్‌వీ ప్రసాద్ కంటి దవాఖాన కొత్తూరు వైద్యులు ఆదివారం కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మైత్రీ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరంలో 118మంది రోగులకు పరీక్షలు నిర్వహించి 14మందికి కంటిలో శుక్లాలు ఉన్నట్లు గుర్తించినట్లు వైద్య సిబ్బంది ఆంజనేయులు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్నవారికి ఎల్‌వీ ప్రసాద్ కొత్తూరు దవాఖానలో శస్త్ర చికిత్స చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంబాబు, శ్రీకాంత్, వంశీ, మైత్రీ యువజన సంఘం సభ్యులు శ్రీకాంత్, ఆనంద్, మహేందర్, రామస్వామి, మనోహర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కొండారెడ్డిపల్లిలో ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మైనార్టీలు

కేశంపేట, మార్చి 16 : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టిన మైనార్టీల కోసం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లిలో ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ యువ నాయకుడు ప్రేమ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందులో గ్రామానికి చెందిన మైనార్టీలు పాల్గొన్నారు. నెలరోజులపాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేస్తున్న మైనార్టీలకు ఇఫ్తార్ ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రవీందర్‌గౌడ్, జగన్‌మోహన్‌రెడ్డి, దర్శన్, యాదగిరి, రమేశ్, శేఖర్, దశరథ్, ఖాజాపాషా, రఫీక్, హుస్సేన్, లింగం, కుమారస్వామి, నరేశ్, మహముద్, నర్సింహ, ఆసీఫ్, శ్రీకాంత్‌గౌడ్, సురేశ్‌యాదవ్, అరవింద్, ప్రజాపతి, యాకుబ్, ఈటమోని లింగం, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు..

గ్రీన్స్ కాలనీలో మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు

ఆర్కే పురం, మార్చి 16 : ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో అభ్యుదయ మహిళా మండలి అసోసియేషన్ అధ్యక్షురాలు పుష్పలత రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పలతారెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలమే మహిళ అని, ఆమె లేనిదే మానవ మనుగడ లేదన్నారు. లింగ సమానత్వం గల సమాజాన్ని నిర్మించేందుకు ముందుకు రావాలన్నారు. నేటి మహిళా అన్ని రంగాల్లో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా అభ్యుదయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తామని, పేదవారిని ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ అర్చనారెడ్డి, ట్రెజరర్ కృష్ణవేణి, వైస్ ప్రెసిడెంట్ గీతారెడ్డి, విజయలక్ష్మి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.